NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం 6 -1 -2025

విశ్వహిందూ పరిషత్, బహిరంగ సభకు బయలుదేరిన హిందూ సోదరి, సోదరులు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 5.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల నుండి, విశ్వహిందూ పరిషత్, విజయవాడ, కేసరి పల్లెలో ఆదివారం జరిగే బహిరంగ సభకు, దోర్నాల మండలం నుండి బయలుదేరిన హిందూ సోదరి, సోదరులు సుమారు 50 వాహనాలు, నాలుగు బస్సులలో ఆదివారం ఉదయం 6-30 గంటల నుండి ప్రారంభం కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని హైందవ శంఖారావం జిల్లా మీడియా కన్వీనర్ తంగిరాల. అశోక్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ మార్కాపురం గ్రామీణ ఖ%శీ%డ కార్యవాహ తంగిరాల. కిషోర్ రెడ్డి, శ్రీరా మీ రెడ్డి, పద్మావతి లు జెండా ఊపి ప్రారంభించారు. హైందవ శంఖారావం జిల్లా మీడియా కన్వీనర్ తంగిరాల. అశోక్ రెడ్డి,ఆర్ఎస్ఎస్ మార్కాపురం గ్రామీణ ఖండ కార్యవాహ తంగిరాల. కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల నుండి బయలుదేరి విజయవాడకు వెళ్లే వాహనా లలో నీ ప్రజలందరికీ. తంగిరాల. శ్రీరా మీ రెడ్డి,పద్మావతి,అశోక రెడ్డి,కిషోర్ రెడ్డి, ల ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లు తయారుచేశారు. వాహనాల అన్నింటికీ పులిహోర ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తాలూరి. శివశంకరాచారి, గోనావత్. లాల్ నాయక్, గాలి. రామిరెడ్డి,అంబటి. అల్లు రెడ్డి, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి అందజేత

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 5.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాలో సుందరయ్య కాలనీలో నీ బెస్త బజారుకు చెందిన రాతం. పాలంకయ్య (65) అనారోగ్యంతో మృతి చెందాడు. దోర్నాల సేఫ్టీ డ్రైవర్ సీనియర్ అధ్యక్షులు షేక్షావలి తన యూనియన్ సభ్యులతో కలిసి మృతుడు పాలంకయ్య పార్థివ దేహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. పాలంకయ్య అంత్యక్రి యలకు మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపా యల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు రాజు,సుభాని, కాశి,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బ్యానర్లు చింపి వేయడం పిరికిపందల చర్య

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 5.

ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం,దోర్నాల్లోకొత్త సంస్కృతికి తెర లేపుతున్న, గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు వైసిపి బ్యానర్లు ను చింపివేయడం పిరికిపందల చర్య అని ప్రజలంటున్నారు. దోర్నాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వైసీపీ ఆధ్వర్యంలో కట్టిన బ్యానర్లను చింపివేసి, పైశాచిక ఆనందం పొందుతున్నారు. మార్కెట్ యార్డ్ వద్ద, కరెంట్ ఆఫీసు ఎదురుగా, కట్టిన బ్యానర్లను చంపగలరే మో కానీ, ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న అభిమానాన్ని పోగొట్టలేరు కదా! అని ప్రజలు బాధపడుతున్నారు. వైసీపీ బ్యానర్లను చింపి వేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హాఫిజ్ పేట్‌లో వ్యక్తి దారుణ హత్య

కూకట్ పల్లి జనవరి 5 నీలగిరి వార్త

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ హాఫిజ్ పేట్ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తిని అతి దారుణంగా సిమెంట్ ఇటుకలతో తలపై మోది దుండగులు దారుణంగా హత్య చేశారు. అర్ధరాత్రి తర్వాత అతిగా మద్యం సేవించిన యువకుల మధ్య గొడవ జరిగినట్టు స్థానికులు తేలిపారు. సంఘటన స్థలంలో సిమెంట్ ఇటికలతో దారుణంగా సదరు వ్యక్తిని కొట్టి దుండగులు హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక అంచనా వేశారు హత్యకు గురైన వ్యక్తి వయస్సు సుమారుగా 30-35 ఏళ్లు ఉంటాయని పోలీసులు తెలిపారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

వరంగల్ జిల్లా విశ్వనాధపురంలో రూ.8.40 కోట్లతో నిర్మించే మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్లకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి.

ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద త్వరలో భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం రూ. 12 వేలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత తమదేనని అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా, మహానగర పాలక సంస్థ పరిధిలోని 15 డివిజన్ విశ్వనాధపురంలో 8 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించే మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్స్టేషన్లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,నాయిని రాజేందర్ రెడ్డి కె ఆర్ నాగరాజు, గంద్ర సత్యనారాయణ, మురలినాయక్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పరకాల నియోజకవర్గ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు సీనియర్ శాసనసభ్యుడైనప్పటికీ నిత్యం తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల ఉంటారని అన్నారు. సబ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు కరెంట్ కష్టాలు తీరి భవిష్యత్తులో నాణ్యమైన విద్యుత్తు అందుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కోరిన నిధులను తప్పకుండా మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిసస్తోందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలించినప్పటికీ లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని,అదనంగా 7 లక్షల కోట్ల పైబడి అప్పులు మోపిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నను ఇచ్చిన వాగ్దానాలను నిబద్ధతతో 22 వేల కోట్ల రూపాయల మేర 2 లక్షల లోపు రుణాలను నేరుగా రైతుల ఖాతాలో పంపించి మాఫీ చేయడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కానీ వారి ఇంటింటికి సర్వే చేసి మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేశామన్నారు. తాముగా గత ఏడాది గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ శాఖలలో 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సంక్రాంతి నుండి ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద జనవరి 26 నుండి ప్రారంభిస్తామన్నారు.

ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పాటుపడే ప్రభుత్వమని పాలకుల కోసం కాదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మహిళలను మహారాణులుగా చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం ప్రమాణం చేసిన అరగంటలోపే ఉచిత బస్సు రవాణా అమలు చేసి చూపించామని డిప్యూటీ సీఎం అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షలకు పెంచామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని, గత మార్చి నెల నుండి 200 యూనిట్ల వరకు గల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయదారులకు ఉచిత విద్యుత్, రైతు సబ్సిడీ, ఇన్సూరెన్స్, పంటకు కనీస మద్దతు ధర, సన్న బియ్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల చొప్పున అంధించుటకు చర్యలు మొదలు పెట్టామన్నారు. కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేయుటకు ఈ సంవత్సరం 5 వేల కోట్లు వెచ్చించినట్లు డిప్యూటీ సీఎంమల్లుభట్టి తెలిపారు.

నిర్వాసితులపై దాడులకు తెగబడుతున్న కబ్జారాయుళ్ళు...

కూకట్ పల్లి జనవరి 4 నీలగిరి వార్త

గుట్టల బేగంపేట్ నవభారతి నగర్ లో అధికారుల అండదండలతో కబ్జారాయుల్లు రెచ్చిపోతున్నారు. సర్వే నంబర్ 63 నుండి మిగతా సర్వే నంబర్లలో యదేచ్చగా భూములు ఆక్రమిస్తూ అమ్మకాలకు పెడుతూ లక్షల్లో విక్రయిస్తూ దర్జాగా తమ పబ్బం గడుపుకుంటున్నారు. నిర్వాసితులపై దాడులకు దిగబడుతూ అక్కడ నానా హంగామా సృష్టిస్తూ స్థానికంగా నివాసం ఉండే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ రావణ రాజ్యం చేస్తున్న భూ బకాసురులను పట్టించుకునే నాధుడే లేడా అని నవభారతి నగర్ వాసులు మొరపెట్టుకుంటున్నారు. చివరికి రోడ్లను సైతం వదలక రోడ్డును సైతం ఫ్లాట్ రూపంలో మలిచి అమ్ముతున్నారు. ఈ విషయం స్థానిక అధికారులకు జిహెచ్ఎంసి అధికారులకు తెలిసినా కూడా స్పందించకపోవడం పట్ల గుట్టల బేగంపేట నవభారతీ నగర్ పరిధిలోగల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలు జరుగుతున్నాయని వారి సహాయ సహకారాలతోనే ఈ తతంగం నడుస్తుందని వారు అన్నారు. నవభారతి నగర్ స్థానిక హీనఖాన్ అనే మహిళ మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ జిహెచ్ఎంసి కమిషనర్ తెలంగాణ డిజిపి ఈ విషయంపై విచారణ జరిపి కబ్జాలకు పాల్పడుతున్న కబ్జారాయుళ్లపై రౌడీయిజం చేస్తున్న రౌడీలపై కఠిన చర్యలు తీసుకోవాలని గుట్టల బేగంపేట నవభారతి నగర్ వాసులు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. రాత్రికి రాత్రి టిప్పర్లతో మట్టి కుప్పలు పోస్తూ నానా హంగామా చేస్తున్నారని యదేచ్ఛగా కబ్జాలు చేస్తూ రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతూ రోడ్లను సైతం వదలకుండా భూ బకాసురుల మాదిరిగా కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న కబ్జారాయుళ్లపై ప్రభుత్వం అధికారికంగా కఠిన

దేవరకొండ లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

రీజనల్ లో బెస్ట్ క్లబ్ అవార్డు

పది అవార్డులు పొందిన దేవరకొండ లయన్స్ క్లబ్

బెస్ట్ రీజినల్ క్లబ్ అవార్డుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దేవరకొండ లయన్స్ క్లబ్

అవార్డులతో మరింత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

అవార్డులకు సహకరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు

దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ

దేవరకొండ నీలగిరి వార్త

అత్యుత్తమ సేవలు తోపాటు అన్ని రంగాలలో దేవరకొండ లయన్స్ క్లబ్ ను నిలబెడుతూ విద్యా వైద్య ఆరోగ్య సామాజిక రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ రీజియన్ లోనే బెస్ట్ క్లబ్ గా అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. రీజియన్ కాన్ఫరెన్స్ లయన్ గడ్డం ప్రదీప్ కుమార్ ఆర్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన రీజియన్ కాన్ఫరెన్స్ ఆదివారం ధర్వేశిపురం నిర్వహించారు. రీజియన్ లోనే దేవరకొండ లయన్స్ క్లబ్ సుదీర్ఘకాలం తర్వాత రీజియన్ లో బెస్ట్ క్లబ్ అవార్డును బహుకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ తనకు సహకరించిన క్లబ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు అనతి కాలంలోనే దేవరకొండ నుంచి అవార్డులను పొందడం సంతోషంతో పాటు బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. మార్చి 23 వరకు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి తమ క్లబ్బు పనిచేస్తుందని ఆయన తెలిపారు. పేదవారి అవసరాలను గుర్తించి మారుమూల ప్రాంతాలకు సైతం లయన్స్ క్లబ్ వెళ్ళ గలిగిందని తమ కాలపరిమితి వరకు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి వారిలో సేవ గుణం దాగి ఉంటుందని వారిని వారిలో ఉన్న సేవా గుణాన్ని వెలికి తీసి పేద ప్రజల వైపు మళ్ళించాలని తెలిపారు. ఈ

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య ,లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాసులు, పగిడిమర్రి శ్రీనివాసులు, లకుమారపు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 05

ఎల్కతుర్తి మండలం సురారం గ్రామంలో ఆదివారం జరిగినటువంటి ఆటో యూనియన్ ఎలక్షన్ లో ఆటో యూనియన్ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా చల్లూరి వేణును అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు సూరారం గ్రామ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా గుండేటి లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు కుర్ర వెంకటేష్ కార్యదర్శి వేముల రమేష్ కోశాధికారి మోటం చంద్రమౌళి ప్రచార కార్యదర్శి ఎండి ఇమ్రాన్ కమిటీ సభ్యులు చల్లూరి సదానందం వేముల సదాశివుడు ఎంజాల సంపత్ గాజుల భాస్కర్ గడ్డం అశోక్ కుర్ర మహేందర్ ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

బీసీ సంక్షేమసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పొనుగోటి రంగా ఎన్నిక

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 05

మునగాల:బీసీసంక్షేమసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన పొనుగోటి రంగాను ఎంపిక చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నియామక పత్రాన్ని ఆర్. కృష్ణయ్య పొనుగోటి రంగాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి అందించాల్సిన సంక్షేమ ఫలాల కోసం బీసీ సంక్షేమ సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో,దేశంలో బీసీల అధికారమే లక్ష్యంగా మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహింస్తామన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పొనుగోటి రంగాను అభినందించారు. అధ్యక్షుడు రంగా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు చెప్పారు. జిల్లాలో బీసీల అందరిని ఐక్యం చేసుకొని బీసీల సంక్షేమానికి ఉద్యమిస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన కృష్ణయ్య,నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతనన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘంరాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, బిసి యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, బీసీ నాయకులు రాజేష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 05

మునగాల:షరతులు లేకుండా రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం సిపిఎం పార్టీ మండల కమిటీసమావేశం చందా చంద్రయ్య, అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినహామీలుఅమలు చేయాలని. ఇండ్లు భూమి లేని పేదలకు రూ 12000/–లు వెంటనే అమలు చేయాలని. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఇండ్లు లేని పేదలకు రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటికి బిల్లులు రాలేదని ప్రభుత్వము వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీటిని వెంటనే అమలు చేయాలని రేషన్ కార్డులు గత పది సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేసిన పాపాన పోలేదు తక్షణమే అర్హువులందరికి రేషన్ కార్డులు మంజూరు చేయగలరని డిమాండ్ చేసినారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీజిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీసభ్యులు స్టాలిన్ రెడ్డి, వెంకన్న, ఉపేందర్, మల్లారెడ్డి, కుంభజడవెంకటకోటమ్మ, నాగయ్య,కృష్ణారెడ్డి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

సాగు చేసే భూమికే రైతు భరోసా, గుట్టలు పుట్టలు, రాళ్లు రప్పలకు రైతు భరోసా బంద్

భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం

సంక్రాంతి కానుకగా ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 12 వేల రూపాయల సహాయం

మాటకు కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 05

శనివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 హార్దిక సాయంతో పాటు సంక్రాంతి కానుకగా నూతన రేషన్ కార్డులు సాగు చేసే భూమికే రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 12 వేల రూపాయల ఆర్థిక సాయం క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయానికి హర్షం వ్యక్తం చేస్తూ మరియు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటనతో మరియు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా పెరిగిన సన్నవడ్ల పంటలు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి క్వింటాకు 500 రూపాయలు బోనస్ రూపంలో రైతులకు నగదును అందించగా 2 లక్షల రుణమాఫీ కట్టుబడి రుణమాఫీ చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి ప్రతి అంశాన్ని దృష్టిలో పెట్టుకుని కులము మతం అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో రూపొందించిన మేనిఫెస్టో దశల వారిగా అమలు చేస్తూ వస్తుందని గత ప్రభుత్వంలో రోడ్లు గుట్టలు రాళ్లు రప్పలు వెంచర్లకు కూడా రైతు భరోసా కింద ఆర్థిక సహాయం ఇవ్వగా ప్రజా ప్రభుత్వంలో మాత్రం సాగుచేసిన భూమికే రైతు భరోసా అనే నినాదంతో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఎకరాకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయాన్ని సంక్రాంతి పండుగ తర్వాత నేరుగా రైతు ఖాతాలో నగదు జమ చేయబోతుందని తెలిపారు. 9 సంవత్సరాల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో సంక్షేమ ఫలాలు అందుకునే విషయంలో రేషన్ కార్డు లేక చాలామంది ప్రజలు ఇబ్బందులు పడ్డారని వాటిని దృష్టిలో ఉంచుకొని నూతన రేషన్ కార్డులు త్వరలోనే అందించబోతుంది ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు మరియు భూమి లేనటువంటి రైతు కూలీలకు మేనిఫెస్టోలో ఇచ్చినట్టు సంవత్సరానికి 12 వేల రూపాయల హార్దిక సాయాన్ని కూడా ఇప్పటికే కొన్ని చోట్ల అందించినప్పటికీ పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా అందించబోతుందని అన్నారు ప్రజా ప్రభుత్వం సన్నవడ్లు పండిస్తే ప్రతి క్వింటాకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న మాట ప్రకారం రైతులలో నమ్మకం కలిగి ఊహించిన దాని కంటే రెట్టింపుగా రాష్ట్రవ్యాప్తంగా సన్నవడ్లు పండించిన రైతులకు ప్రతి క్వింటాకు అసలు ధరతో పాటు 500 రూపాయల బోనస్ రైతు ఖాతాలో గతంలో ఎన్నడు లేని విధంగా 24 గంటల లోపే రైతు ఖాతాలో జమ చేసింది రైతు ప్రభుత్వం అని తెలిపారు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు అమల్లోకి వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని విద్య వైద్యము సంక్షేమ ఫలాలు అందించే విషయాలలో సలహాలు సూచనలు ఇచ్చినట్లయితే మరింతగా ప్రజా ప్రభుత్వంలో అమలు చేయడానికి రాష్ట్రఅభివృద్ధి చెందడానికి తోడ్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) మాజీ మండలయూత్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ మాజీ సర్పంచి గొడిశాల యాదగిరి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గోడిశాల రాజయ్య నాయకులు శనిగరపు వెంకటేష్ పాక రమేష్ బోల్లెపోగు రమేష్ స్వామి జగన్ సారయ్య యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామిఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏల్తూరి రత్నాకర్ అంబాల రమేష్ సాహూ అభిలాష్ భీమ్, మాణికిరణ్, అంబాల యువరాజ్ వివిధ గ్రామాల అధ్యక్షులు రవీందర్, సంపత్, రమేష్ రాజేందర్, ప్రభాకర్ రామ్ సింగ్ యూత్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు

పంట పండించే ప్రతి రైతు కు రైతు భరోసా

మెదక్ పట్టణ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 05:

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాలలోని భూమి లేని నిరుపేద రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని రెవంత్ రేడ్డి రైతులకు శుభవార్త చేప్పడం సంతోషకరంగాఉంది. రైతులకులాభదాయకంగా మరో పథకం అమలు దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞత అభివందనాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా నిరుపేద భూమి లేని రైతులకు రైతుభరోసా సాయం కింద 12 వేల రూపాయలు అందజేస్తామని నిన్న జరిగినటువంటి క్యాబినెట్ మీటింగ్ లో చర్చించి కీలక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అటు భూమి లేని నిరుపేద రైతుదారులకు చాలా లాభదాయకంగా ఉంటుంది. గత ప్రభుత్వంలో భూమి లేని రైతులను ఎవరు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు లాబా దాయకమైనటువంటి పథకాలను అమలు చేస్తూ అటు రైతులను నూతన సంవత్సరంలో తీపి కబురు అందించనున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందానికి రైతుల పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాము. గత ప్రభుత్వంలో ఎన్నో మోసపూరిత మాటలు చెప్పి పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను నమ్మించి నట్టేట ముంచారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల మేలుకోరే దిశగా అడుగులు వేస్తూ నిర్ణయాలు తీసుకుంటుం దనడానికి ఈ పథకం ఒక ఉదాహరణ మరిన్ని పథకాలు కూడా అతి త్వరలో అమలయ్యే దిశగా మన ప్రజా ప్రభుత్వం అమలు చేసే దిశగా కార్య చరణ రూపొంది స్తున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

నీలగిరి వార్త గరిడేపల్లి గరిడేపల్లి

మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామములో రాష్ట్ర మహాసభల కరపత్రం ఆదివారం విడుదల చేయటం జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని యాకూబ్ అన్నారు కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూస్తుందని కూలీలు అసంఘటిత రంగ కార్మికులకు వలసలు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు బి ర్ స్ తిరస్కరించి కాంగ్రెస్ ఆరు గారెంటీల అనేక వాగ్దానాన్ని నమ్మి ప్రజలు కాంగ్రెస్కు గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని యాకూబ్ అన్నారు కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా విజయవంతంగా అమలు చేస్తూ కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెడుతుందని అన్నారు అంబానీ నీల సర్కార్గా మోడీ సర్కార్ మారిందని అన్నారు గ్యాస్ రోజు వారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు మేధావులు ప్రతి ఒక్కరు సిపిఎం పార్టీకి అండగా నిలవాలని లౌకిక ప్రజాస్వామిక విలువల ప్రజల్ని పోరాటాలకు సంబంధించి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రేవూరి హుస్సేన్ కపిల్ టేకుమట్ల సత్యం బండ్ల వెంకన్న పోలేపల్లి లచ్చయ్య పిట్ట కృష్ణ గుణగంటి సైదమ్మ ఎల్ కిరీటమ్మ బి స్వప్న నిమ్మల మౌనిక బన్నీ విజయ్ రక్షణకు పాటుపడాలని యాకూబ్ కోరారు ప్రజలపై పన్నులు మోపుతున్నారని అన్నారు.

వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

బీసీ విద్యార్థిసంఘంజాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

మునగాల ప్రతినిధి
నీలగిరివార్త: జనవరి 05

మునగాల:వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆదివారంనాడు మునగాల లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, తల్లి దండ్రులను వయోవృద్ధులను తమ కుమారులు కోడళ్ళు సాధకపోవడం వలన బస్టాండ్లో రోడ్ల వెంబడి ఆశ్రమాలలో ఉంటే అనారోగ్యానికి బలై అనాధలుగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తల్లి నవ మాసాలు పొత్తికడుపులో మోసి రక్తం చిందించకుంటు బయటపడ్డామని కానీ ఇప్పుడు మనము ఆ అమ్మని వీధిపాలు చేస్తున్నామని అలాగే తండ్రి గుండెల మీద ఆడుకున్న వనం ఈరోజు తండ్రిని ఆశ్రమాలపాలు బస్టాండ్లో పాలు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సమాజంలో మార్పు వచ్చి చట్టబద్ధంగా వచ్చిన వయోవృద్ధుల సంరక్షణ చట్టం ద్వారా ఆర్డీవో గారికి ఫిర్యాదు చేస్తే ఆస్తులు తిరిగి ఇవ్వడం భరణం లభిస్తాయని ఇప్పటికైనా తల్లిదండ్రులను వృద్ధులను గౌరవంగా చూడాలని ఆయన అన్నారు భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వయోవృద్ధులను కాపాడుకోవాలని తీర్పిస్తున్న ప్రజలలో అవగాహన లేకపోవడం వలన ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయని అన్నారు ఈ చట్టం అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చైతన్యం లేకపోవడం నా ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ చట్టాన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం చేసి వయవృద్ధులు ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత యాదవ మహా సభ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా కొండ్రా మల్లేశ్వరి యాదవ్

యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో యాదవులు రాణించాలి

రాష్ట్రంలో పటిష్టమైన బలమైన సంఘంగా యాదవ సంఘం

యాదవ సంఘానికి 100 సంవత్సరాలు

యాదవ చైతన్య సభలు నిర్వహిస్తాం

యాదవ వృత్తికి వన్నెతెస్తాం

వృత్తుల వారిని కలుపుకొని వెళ్తాం

తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు బొంతు శ్రీదేవికి కృతజ్ఞతలు

దేవరకొండ నీలగిరి వార్త

State Executive Meeting

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు సంఘటితంగా హక్కుల కోసం పోరాడుతూనే ఐక్యత శంఖారావం పూరించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ కొండ్ర మల్లేశ్వరి యాదవ్ అన్నారు. ఇటీవల హైదరాబాదులో అఖిలభారత యాదవ మహాసభ నిర్వహించగా ఆమెను రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి నియామకం చేశారు ఈ సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణ వివిధ మండలాల యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో కొండ్ర మల్లేశ్వరి యాదవ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో యాదవుల ఆదిపత్యం బలం అత్యధిక స్థానాలు ఎంపీటీసీలు సర్పంచులు జడ్పీటీసీలు సాధించేందుకు కంకణ బదులు కావాలని తెలిపారు. రాజకీయంగా బలోపేతమైనప్పుడే వివిధ పార్టీలు సైతం యాదవులను సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు పనిచేస్తాయని తెలిపారు. రాజ్యాధికారం ఏ ఒక్కరి చేతుల్లో బంధీ కావద్దని ఆర్థికంగా బలోపేతమై నలుగురికి ఉపాధి కల్పిస్తున్న యాదవులు రాజ్యాధికారం దిశగా పయనించాలని తెలిపారు అందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా యువతను మహిళలను చైతన్యం చేస్తూ చైతన్య సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. తనకు సన్మానించి గౌరవించిన యాదవ సంఘం సోదరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం పిఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్ కొండ్ర మహేష్ యాదవ్ యాదవ సంఘము మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,చందంపేట మండల అధ్యక్షులు శవ్వ నారాయణ,నేరేడుగోమ్ము మండల అధ్యక్షులు గడ్డం వెంకటయ్య యాదవ్, దేవరకొండ నగర అధ్యక్షులు బచనముని వెంకటయ్య యాదవ్ ,విద్యావంతుల వేదిక అసెంబ్లీ కన్వీనర్ నేతల వెంకటేష్ యాదవ్ ,మాజీ టౌన్ ప్రెసిడెంట్ శవ వెంకటయ్య ,మండల అధ్యక్షులు మాడెం రాములు యాదవ్ ,దిండి మండల మాజీ అధ్యక్షులు నక్క వెంకట్ యాదవ్, మాజీ ఎంపిటిసి ముత్యాల శేఖర్ ,నల్లగాసు విజయ్ కుమార్,

సీత శ్రీను, ఉడుత సలేశ్వర్, గడ్డం రమేష్, జక్కుల శ్రీనివాసులు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ ఏకుల రాజారావు

బీఎస్పీ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా రాజీనామా చేసిన రాజారావు

పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కొండమల్లేపల్లి మండలంలోని డిఎం కుంటాకు చెందిన డాక్టర్ ఏకుల రాజారామ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు ఆదివారం కొండమల్లేపల్లి లోని పాల కేంద్రంలో డాక్టర్ రాజారావుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధితోపాటు వెనుకబడిన కులాలు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే విధంగా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

నీలగిరి వార్తహుజూర్ నగర్ రూరల్

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా 21వ రోజు ఉదయం , సుప్రభాత సేవ, ఆరాధన, ఉదయం మంజలి ఉత్సవం లో బాగంగా శ్రీగోధా అమ్మవరి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు తదుపరి సేవకలం, 21వ పాసుర పఠనం తాత్పర్య అర్ధము తదుపరి ఆరగింపు మంగళా శాసనము. తీర్ధ ప్రసాదా వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి యం పి. లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు. మరియు యరగాని గోపాలం, యరగాని పూర్ణ, మల్లికార్జున్, ముడుంబై లక్ష్మి, నాగమణి.పుష్ప, రాధిక, స్వప్న,మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డా. వెన్నెలను కలిసిన కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి (దేవదాస్)

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ నందు తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెలక్కను తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసి కళాకారులు శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన వెంట ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు ఉద్యమ కళాకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి ఐల ప్రసన్న రాష్ట్ర మహిళా కన్వీనర్ హసీనా మహమ్మద్ జిల్లా కార్యదర్శి శారద తదితరులు పాల్గొన్నారు.

సంవత్సరాలుగా గడుస్తున్న మరమ్మతులకు నోచుకోని రోడ్డు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్తబీ



దోమకొండ నుండి కామారెడ్డి వెళ్లే రోడ్డు వయా ముత్యంపేట మీదుగా, రెండు సంవత్సరాలు కావస్తున్న పూర్తి కాలేదు. ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు నుండి వెళ్లే వారికి, కామారెడ్డి దగ్గర్లో ఉంటది. పాత బస్టాండ్ ఏరియాలో హాస్పిటల్ కి వెళ్లే వాళ్లకు, గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లే వాళ్లకు కావచ్చు, తొందరగా వెళ్లడానికి వీలుగా గతంలో ఉంటుండేది, ఇప్పుడు తొందరగా వెళ్లడానికి వీలు లేకుండా ఉన్నది. ప్రయాణికులు ఈ రోడ్డు తొందరగా పూర్తి కావాలని కోరుకుంటున్నారు. రోడ్డు తొందరగా పూర్తి అయితే. ఇక్కడ బస్సు సౌకర్యంగా ఉంటది, ఆటోలు నడుస్తాయి, ఎమర్జెన్సీ టైంలో పేషెంట్లను తీసుకెళ్లడానికి ఇబ్బందిగా ఉన్నది కాబట్టి, అధికారులు తొందరగా, రోడ్డును పూర్తి చేయాలని, ముత్యంపేట చింతామణి పల్లి, రాఘవపూర్, దోమకొండ మండల ప్రజలు రోడ్డు తొందరగా పూర్తి కావాలని అధికారులను వేడుకుంటున్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

విద్యారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సావిత్రిభాయి పూలె అవార్డ్స్ -2025 ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అన్నారు. తొలి మహిళా ఉధ్యాయురాలిగా ఆమె జీవితం అందరి ఆదర్శనీయమని అన్నారు. మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తిస్తాయి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహిళలు అన్నిరంగాలలో రానించాలని సావిత్రిబాయి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. మహిళలను విద్యావంతులను చేయాలన్న మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప ఆలోచనతో ముందుగా తన సతీమణి నే చదివించి ఉపాధ్యాయురాలిని చేశాడని, అయన మార్గంలోనే సావిత్రి బాయి ఎంతోమంది మహిళలను చైతన్య వంతుల్ని చేసిందని కొనియాడారు. ఇంటిని చక్కదిద్దినట్టే సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అటు వంటి మహిళా ఉపాధ్యాయురాళ్లను సత్కరించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టిన మోడల్ స్కూల్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది ఇటువంటి కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వంచుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సి పూల రవీందర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దామెర శ్రీనివాస్, రాధాకృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, సౌజన్య, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి నెల ఉచిత హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ

భరోసా కేంద్రం నందు నిర్వహించిన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన సువెన్ ఫార్మా హెడ్ ఎం. రమేష్ బాబు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సువెన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో ప్రతి నెలా హెల్త్ క్యాంప్ లు నిర్వహించి, పేదలకు ఉచితంగా వైద్య పరిక్షలు చేయడంతో పాటు మందులు కూడ ఇస్తామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సువెన్ ఫార్మ కంపెనీ హెడ్ ఎం.రమేష్ బాబు అన్నారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, యూనిఫాంలు, బూట్లు అందజేసినట్లు చెప్పారు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతినగర్ నందు భరోసా సెంటర్లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సువెన్ పరిసర ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాల్లో ఉండే పెద్దసుపత్రులకు వెళ్ళే అవసరం లేకుండా అక్కడి ఆసుపత్రి వైద్యబృందంచే ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిభిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, సీఎస్ఆర్ ఇంచార్జి పి.ఎస్.ఎన్.మూర్తి, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, మెయింటెనెన్స్ పి.జె.రైడ్, ఇహెచ్ఎస్ పి.వి.రమణ, ప్రొడక్షన్ ఎం.వి.రమణ, డివిఎస్, అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయచక్రునాయక్, జీవన్, శంకర్ నాయక్, శివరాంనాయక్, లింగానాయక్ తో పాటు సువెన్ హెచ్ఎడిలు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చదరంగంతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది

నీలగిరి వార్త, సూర్యాపేట:-

చెస్ క్రీడతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ -7, 9,11,15 బాల బాలికల చెస్ పోటీలలో విజేతలకు షీల్డ్ లు,సర్టిఫికెట్స్ అందజేసి మాట్లాడారు. అంతకుముందు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ పుట్టినరోజు సందర్భంగా అసోసియేషన్ సభ్యులు క్రీడాకారుల సమక్షంలో బారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వంద మంది క్రీడాకారులు హాజరుకాగా 24 మంది విజేతలుగా నిలిచారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆశీస్సులతో గత 10 సంవత్సరాలుగా చెస్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందిస్తున్నామని తెలిపారు. చెస్ పోటీలో పాల్గొన్న సుమారు 100 మంది విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్.సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు సాయి కుమార్, సహాయ కార్యదర్శి లింగారెడ్డి, కోశాధికారి వెంకట మురళీ, కార్యవర్గ సభ్యులు జానయ్య, రాజేష్, నరసింహారావు, మచ్చా శాంత కుమార్, భిక్షం,కళ్యాణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి05

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన పనస మహేశ్వరి,కి 44000/ వేలరూపాయల చెక్కును, మరియు పేర్ల వీరబాబు,కు16000/వేల రూపాయల (సీఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను,కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి బాధ్యులకు అందించడం జరిగింది, ఈకార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పనస విజయ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గన్నా నరసింహారావు, కొంపెల్లి వీరబాబు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో సివిల్ సప్లై హమాలీల ఉద్యమాన్ని ఆపలేరు

ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ప్రముఖ న్యాయవాది వి.ఎల్.నరసింహారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

Jan 5, 2025 12:57:31 PM

కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించమంటే జిల్లాలో కామారెడ్డి, ఎస్ ఎస్ నగర్, ఎల్లారెడ్డి, బాన్సువా,డ పిట్లం, బిచ్కుంద కార్మికులు పెరిగిన రేట్లను అడుగుతే అరెస్టు చేసిన జిల్లా పాలక యంత్రాంగం పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ అరెస్టుతో సివిల్ సప్లై హమాలీల ఉద్యమాన్ని ఆపలేరు అని ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ప్రముఖ న్యాయవాది వి ఎల్ నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీలు గత ఐదు రోజులుగా ఎగుమతి దిగుమతి రేట్లు ఇవ్వాలని ఏరియాస్ ఇవ్వాలని జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సివిల్ సప్లై హమాలీల మూడు సంవత్సరాలుగా పెరుగుతున్న ధరలు కనుగొనంగా గతంలో ఒప్పందం అయినా 29 రూపాయలను మరియు సివిల్ సప్లై హమాలీలకు జీవో ఇవ్వాలని ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని 55- 60 సంవత్సరాలు నిండిన కార్మికులు కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్లతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో మరియు సివిల్ సప్లై హైదరాబాద్ కమిషనర్ చౌహాన్ చర్చలు జరపడం జరిగింది. అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా పోలీస్ యంత్రాంగాన్ని పెట్టి కార్మికులను ఏఐటీయూసీ జిల్లా నాయకులను అరెస్టు చేయడం సరైన చర్య కాదని ఆయన అన్నారు. శాంతియుతంగా కామారెడ్డి ఆర్డీవో ఆఫీస్ ముందు ఆందోళన చేస్తున్న కార్మికులను రెచ్చగొట్టి గోదాములు తెరచి బీహార్ మహారాష్ట్ర ఒరిస్సా కార్మికులను తెప్పించి లారీలల్లో లోడ్ చేస్తున్నారని తెలుసుకొని గోదాముల వద్దకు చేరుకున్న సివిల్ సప్లై హమాలీ నాయకులను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులను కార్యదర్శులు అరెస్టు చేసి బిక్కనూరు పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ఇప్పటికైనా అరెస్టులతోటి కార్మిక ఉద్యమాన్ని ఆపలేరని రెండు సంవత్సరాలకు ఓసారి ఎగుమతి దిగుమతి రేట్లు పైన చెప్పినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల రేపు సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జిల్లాలో ఉన్నటువంటి కార్మికులంతా సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరిస్తున్నా%శీ%. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, సివిల్ సప్లై హమాలి గౌరవాధ్యక్షులు ఎల్. దశరథ్, సివిల్ సప్లై హమాలీ నాయకులు బీరయ్య బాజీ కృష్ణ సంపత్ శ్రీనివాస్ భీమయ్య గంగరాజు మహేష్ ప్రవీణ్ ఎల్లేశం సాయిలు రాజశేఖర్ ప్రసాదు బాలమల్లు పద్మ అరెస్టు చేసి బిక్నూరు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన చందు క్యాసగల్లా

కూకట్ పల్లి జనవరి నీలగిరి వార్త

బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చందు క్యాసగల్ల, బైరపాక నర్సింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమస్యలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి తప్పకుండా సమస్యలన్నీ పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారనీ చందు క్యాసాగల్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమాల వివరాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఉదయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శనం చేసుకొని , తన స్వగ్రామమైన గుండన్నపల్లి (రాజన్న సిరిసిల్ల జిల్లా , బోయినపల్లి మండలం) చేరుకొని తల్లిదండ్రుల దీవెనలు తీసుకొని తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన తనచిన్న నాటి మిత్రులను కలసి గ్రామంలో కొలువైన హనుమాన్ దేవాలయం వద్ద ఒక మొక్కను నాటడం జరిగింది.అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి దర్శనం చేసుకొని, అక్కడి నుంచి తన జన్మదినం రోజే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం కలసి రావడం వల్ల వారిని జగిత్యాల క్లబ్ లో ఆత్మీయంగా కలుసుకొని వారి దీవెనలు తీసుకొని ఒకరికి ఒకరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది.అనంతరం జగిత్యాల ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన జగిత్యాల పట్టణం లో వున్న మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయి వున్న బాలింతలు మరియు వారి సహాయకులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం కరీంనగర్ క్యాంప్ ఆఫీసులో అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.తన జన్మదిన కానుకలుగా శాలువాలు,పూలబొకేలు మరియు కేక్ కటింగ్ వేడుకలకు దూరంగా ఉండి కేవలం నోట్ బుక్స్, పెన్స్ మాత్రమే తీసుకురావాలని తన అభిమానులకు , మిత్రులకు మరియు వివిధ జిల్లాల్లో వున్న వారి టీం సభ్యులకు అజ్ఞాపించడం జరిగింది. మరియు ఆ నోట్ బుక్స్ మరియు పెన్స్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేయాలని తన టీం సభ్యులకు చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి,సిద్దిపేట మరియు కరీంనగర్ కు చెందిన పుర ప్రముఖులు, అభిమానులు, విద్యార్థులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో స్త్రీ విద్యను మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు దక్కుతుంది అన్నారు. తమ వ్యవసాయ భూమిలోనే మామిడి చెట్టు నీడలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు ఆ రోజుల్లో దళితులు శూద్రులు (ఎస్సీ ఎస్టీ బీసీ) స్త్రీలను విద్యకు దూరం చేయడానికి మనువాదంతో మనువాదులు ఎన్నో ఆంక్షలు పెట్టిన 1848 పూణేలో స్త్రీల కోసం ఒక మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేశారు. పూలే దంపతులు స్త్రీల కోసం మొట్టమొదటిసారిగా అన్ని కులాలకు ఒకే దగ్గర బడి ఏర్పాటు చేశారు .మూడు సంవత్సరాలు తిరగకముందే 70 మంది బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత పూలే దంపతులకు మాత్రమె దక్కుతుంది అన్నారు.విద్యా వ్యాప్తికి వారి జీవితాలను పణంగా పెట్టారని విద్య ఎంత అవసరమో దానిపై వారు ఎన్ని కష్టాలు పడి ఉండొచ్చో వారు స్థాపించిన పాఠశాలలే నీదర్శనం.ఎవరు ఎన్ని విధాలుగా అవమానించిన సావిత్రిబాయి పూలే వారి మాటలను పట్టించుకోకుండా స్త్రీల కోసం విద్యను అందించారు అన్నారు. బీసీ సంఘాల కోరిక మేరకు పూలే దంపతులకు భారత అవార్డును ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నుండి సిఫార్సు చేసీ వారి విగ్రహాలను పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాం అన్నారు.రాష్ట్రంలో కూడా ఆమె పేరిట ఒక స్మృతి వనాన్ని నిర్మించి సావిత్రిబాయి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఆమె కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు కోసం కృషి చేస్తామన్నారు.

అయ్యప్ప సొసైటీలో ఐదంస్తుల భవనం కూల్చివేసిన హైడ్రా

గతేడాదే యజమానికి నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసీ

ప్రధాన రహదారికి పక్కనే అక్రమంగా నిర్మించినట్లు తేల్చిన హైడ్రా

ఆదివారం ఉదయం బుల్డోజర్లతో బిల్డింగ్ కూల్చివేత

అయితే ఈ దూకుడు కంటిన్యూ అవుతుందా?

అయ్యప్ప సొసైటీలో హైడ్రా
ఐదంస్తుల భవనం కూల్చివేత షురూ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదంస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. శనివారం ఈ భవనాన్ని పరిశీలించిన హైడ్రా చీఫ్ రంగనాథ్, ఇతర అధికారులు.. ఆదివారం ఉదయం భారీ బుల్డోజర్లతో వచ్చి కూల్చివేత పనులు ప్రారంభించారు. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్ కు ఆనుకుని ఉన్న ఈ భవనం అక్రమ కట్టడమని హైడ్రాతో పాటు హైకోర్టు కూడా ఇప్పటికే నిర్ధారించింది. బిల్డింగ్ యజమానికి గతేడాదే నోటీసులు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా అధికారులు ఆదివారం ఉదయం బిల్డింగ్ కూల్చివేత పనులు మొదలు పెట్టారు. మరోవైపు, సోమవారం నుంచి హైడ్రాలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రతి సోమవారం బుద్ధ భవన్ లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించనున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు ఆధారాలతో రావాలని హైడ్రా సూచించింది. ముందుగా వచ్చిన 50 మందికి టోకెన్స్ ఇచ్చి.. దాని ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదంస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేసింది . శనివారం ఈ భవనాన్ని పరిశీలించిన హైడ్రా చీఫ్ రంగనాథ్, ఇతర అధికారులు.. ఆదివారం ఉదయం భారీ బుల్డోజర్లతో వచ్చి కూల్చివేత పనులు ప్రారంభించారు. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్ కు ఆనుకుని ఉన్న ఈ భవనం అక్రమ కట్టడమని హైడ్రాతో పాటు హైకోర్టు కూడా ఇప్పటికే నిర్ధారించింది. బిల్డింగ్ యజమానికి గతేడాదే నోటీసులు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా అధికారులు ఆదివారం ఉదయం బిల్డింగ్ కూల్చివేత పనులు మొదలు పెట్టారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే గతంలో కొంత మంది బిల్డర్లు అయ్యప్ప సొసైటి లోకి హై డ్రా ను అడుగు పెట్టమను వారి సంగతి చూస్తాం అని సవాల్ విసిరారు. అయితే ', ఈ దూకుడు కంటిన్యూ అవుతుందా. వేచి చూడాలి

మరోవైపు, సోమవారం నుంచి హైడ్రాలోప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రతి సోమవారం బుద్ధ భవన్ లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించనున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు ఆధారాలతో రావాలని హైడ్రా సూచించింది. ముందుగా వచ్చిన 50 మందికి టోకెన్స్ ఇచ్చి.. దాని ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

సిపిఎస్ అభ్యర్థిని శాసన మండలి సభ్యునిగా పంపించాలి

కార్యవర్గ సమావేశము
TSCPSEU
TELANGANA STATE CPS EMPLOYEES UNION
JANGAON DISTRICT

టీ ఎస్ సిపిఎస్ యూనియన్ అధ్యక్షులు కాకాని.లక్ష్మణమూర్తి

కూకట్ పల్లి జనవరి 5 నీలగిరి వార్త

జిల్లా పరిషత్ హాల్లో ఆదివారం జరిగినటువంటి కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ గత పదిహేళ్లుగా ఉద్యమిస్తున్న ఇంకా సిపిఎస్ అంతం కాకపోవడంతో శాసన మండలిలో సిపిఎస్ పక్షాన మాట్లాడే వ్యక్తి లేకపోవడమే కారణమని భావించి ఈసారి ఎమ్మెల్సీగా టి ఎస్ సి పి ఎస్ ఎంప్లాయిస్ యూనియన్

వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొలిపాక వెంకట స్వామిని బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఇప్పుడున్న ప్రభుత్వం తమ మానిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడితే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు పరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ సభ సాక్షిగా హామీ ఇవ్వడం జరిగింది వరంగల్ సభ సాక్షిగా ఇచ్చిన హామీని సత్వరమే అమలు పరిచి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాము అని ఆయన అన్నారు.ఇప్పుడున్న పరిస్థితులలో ఉద్యమాలను చూసినటువంటి కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ ను పక్కకు పెట్టి యూనిఫైడ్ పెన్షన్ స్కీమును అమలు పరచబోతుందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఏప్రిల్ నెలలో తెలియజేయాలన్నారు ఇప్పుడు యూనిఫైడ్ పెన్షన్స్ స్కీం అమలు చేస్తే రెండు లక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలు జీవితం అగమ్య గోచరమవుతుందని అన్నారు శాసనమండలి ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకట స్వామి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ప్రభుత్వాలు అన్ని సిపిఎస్ ఉద్యోగులను మోసం చేస్తుందని అన్నారు తాను గత దశాబ్ద కాలంగా సిపిఎస్ ఉద్యమం లో పాల్గొని సీపీఎస్ ఉద్యోగుల బాధలు చూసానని అందుకే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని స్వచ్ఛందంగా వదిలేసి సిపిఎస్ ఉద్యోగుల పక్షాన శాసనమండలి అభ్యర్థిగా నిలబడినానని అన్నారు సిపిఎస్ ఉద్యమంలో ఇదివరకే గ్రాటివిటీ ఫ్యామిలీ పెన్షన్ సాధించామని ఇక సర్వీస్ పెన్షన్ ఇస్తే పాత పెన్షన్ అమలు అవుతుందని అన్నారు ప్రభుత్వం సత్వరమే పాత పెన్షన్ అమలు చేసి రెండు లక్షల ఉద్యోగుల జీవితాలలో వెలుగు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిసోజు లింగమూర్తి జిన్నారపు బుచ్చన్న జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం మనోజ్ కుమార్ కోశాధికారి బెజ్జం సునీల్ కుమార్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ జనగామ సహాధ్యక్షులు సుభాష్, రాజేష్,త్రిపాల్ రెడ్డి, రాజు ఉపాధ్యక్షులు రామనందగిరి, జె రమేష్, , మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య, రజిత, సుహాసిని, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ సదానందం,గాంధీ,సంయుక్త కార్యదర్శి గౌతమ్ రాజ్, శ్రీధర్ యాదవ్, కార్యదర్శి గ్యాదర్ల కుమారస్వామి, మంజుల, సాయిచంద్ మరియు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆరంభ టౌన్షిప్ నందు మియాపూర్ న్యూ కాలనీ. లో గల మహిళలకు. ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి, అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళు ృ. %శ్రీ%విజయలక్ష్మి , సత్యవాణి , . సుసీల . త్రివేణి , మమతా , సత్య , కనకదుర్గ , నాగలక్ష్మి , అనూషా , శర్మిష్ఠా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సి ఎం ఆర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ బాత్రూం వీడియోల కేసులో ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ జనవరి 5 నీలగిరివార్త

Forgiveness is the best

సి ఎం ఆర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ బాత్రూం వీడియోల కేసులో బిహార్‌కు చెందిన కిశోర్, గోవింద్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు. వీరు దురుద్దేశ పూర్వకంగా అమ్మాయిల బాత్రూం లోకి తొంగిచూసినట్లు, విద్యార్థినులను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. విద్యార్థుల ఫిర్యాదులను పట్టించుకోలేదని ఆరోపణలు నైపథ్యంలో.. కాలేజీ ఛైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, వార్డెన్ ప్రీతిరెడ్డితో సహా ఏడుగురిపై కేసు నమోదు చేశారు. అరెస్ట్ చేసిన ఇద్దరి నిందితులను కోర్టులో హాజరు పరిచిన పోలీసులు. అనంతరం రిమాండ్ కు తరలించారు.

హైదరాబాద్‌లో మరో కానిస్టేబుల్ సూసైడ్

హైదరాబాద్ జనవరి 5 నీలగిరి వార్త

హైదరాబాదులో మరో కానిస్టేబుల్ సూసైడ్ చేసుకోవడం కలకలం రేపింది. ఆదివారం హైదరాబాద్ అంబర్ పేట లో తన నివాసంలో భాను శంకర్ ఉరి వేసుకున్నాడు. అయితే, భాను శంకర్ వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు .అయితే, భాను శంకర్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. గడిచిన అతికొద్ది కాలంలో ముగ్గురు కానిస్టేబుల్స్ ఒక ఎస్సై సూసైడ్ చేసుకోవడం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనియాంశమైంది.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

నిజామాబాదు అర్బన్ నియోజకవర్గనికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ.

టోల్ ప్లాజాల వద్ద వాహనాలకు రేడియం రిఫ్లెక్టీవ్ టేప్ అమర్చడం జరిగింది

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తేదీ 05-01-2025 నాడు భిక్కనూరు టోల్ ప్లాజా మరియు పిట్లం టోల్ ప్లాజావద్ద వాహనాలకు రేడియం రిఫ్లెక్టీవ్ టేప్ అమర్చడం జరిగింది. రాత్రి వేళలో ముందుగల వాహనాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి వాహదారులందరు వీటిని అమర్చుకోవాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి యు.సుభాష్, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి కె. బిక్షపతి, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా టి యు డబ్ల్యు జె (ఐజెయు) జిల్లా కమిటీ సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని లక్ష్మీపురం లో గల తూర్పు జర్నలిస్ట్ పరపతి సంఘం భవనంలో టి యు డబ్ల్యు జే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రామచందర్ అధ్యక్షత న జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది . ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. తీర్మానంలో నూతన సభ్యత్వం కార్యక్రమం, యూనియన్ సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డు తో పాటు వాహనాలకు స్టిక్కర్ల పంపిణీ , యూనియన్ సభ్యులకు ఆరోగ్య సమస్యలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు, అక్రిడేషన్ కమిటీలో మూడు నియోజకవర్గాలకు గాను సముచిత స్థానం కల్పించడం, గతంలో 10 సంవత్సరాలు వర్కింగ్ జర్నలిస్ట్ అయి ఉండి ప్రస్తుతం పిడిఎఫ్ పేపర్లు, యూట్యూబ్ ఛానల్ లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఐజేయు సభ్యత్వము ఇచ్చుట, తదితర అంశాలపై శనివారం ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఐజేయు అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు జన్ను స్వామి,కుర్న వెంకటేశ్వర్లు (వెంకన్న), కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోదాటి గోపాల కృష్ణ, జాయింట్ సెక్రెటరీ బొల్ల అశోక్, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్ కుమార్, శీలం రమేష్, మహాదేవుని జగదీష్, ప్రసాద్ రెడ్డి, దేసు లక్ష్మణ్, నాజర్, దొడ్డ శ్రీనివాస్, సంగెం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం జిల్లా యువజన విభాగాన్ని ఏర్పాటు చేయాలి: ఎం.ఎల్.ఏ నాయిని

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాజిపేట మండలం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. రంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి రెడ్డి సంఘం సభ్యులందరితో కలిసి నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో ఈ రోజు నేను ఎం.ఎల్.ఏ. గా గెలుపొందాను. నన్ను ఎం.ఎల్.ఏ. గా గెలిపించిన మీ అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.రెడ్డి సంఘం యువజన విభాగం కూడా ఒకటి మరొకటి మహిళా విభాగం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రతి మూడు నెలలకొకసారి కాకుండా నెలకొకసారి మన సంఘం మీటింగ్ ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధికి ఏమైనా సలహాలు సూచనలు ఉంటె తెలియ చేయాలి.కొన్ని చోట్ల మన రెడ్డి సంఘం ఉన్నదని కూడా తెలవదు మరియు కొన్ని చోట్ల సభ్యత్వాలు లేవు.కావున కమిటీ సభ్యులు ఈ విషయాన్నీ పరిగానలోనికి తీసుకొని యువజన విభాగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు హనుమా రెడ్డి, చాడ సునీల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, వసుంధర, సత్యనారాయణ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సంపత్ రెడ్డి, వరద రెడ్డి, తిరుమల రెడ్డి, సీతారాం రెడ్డి, రాం గోపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, కన్నా రెడ్డి, వీరా రెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయిని అమరేందర్ రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో పవర్ స్ప్రేయర్ల పంపిణీ

BHARAT VIKAS PARISHAD
ADAMA INDIA P

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత్ వికాస్ పరిషత్ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గీసుకొండ మండలం కొమ్మల గ్రామంలో రైతులకు పవర్ స్పేయర్లను రైతుల కు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. అదామ ఇండియా ప్రై.లిమిటెడ్ సహకారంతో స్థానిక లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం విష్ణు ప్రియ గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారత్ వికాస్ పరిషత్ ఉపాధ్యక్షుడు చెంచల్ అగర్వాల్ అధ్యక్షత వహించి,గో ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. బీవీపీ కార్యదర్శి కే.సత్యనారాయణ మాట్లాడుతూ, సమాజంలోని వివిధ వర్గాల వారికి తమ తోడ్పాటు నందిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేద రైతు కుటుంబాలకు ఆసరా ఉండేందుకు వారికి పవర్ స్ప్రేలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతి లో పంటలను పండించాలని అన్నారు. గీసుకొండ మండలం అనంతరం, కొమ్మాల, విశ్వనాధపురం, ఎలుకుర్తి, గీసుకొండ గ్రామాలకు చెందిన రైతులను ఐదుగురిని గ్రూపులు ఏర్పాటు చేసి 35 మంది రైతులకు 7 పవర్ స్ప్రే లను అందించినట్లు కార్యక్రమ కన్వీనర్ వి. రామారావు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీవీపీ బాధ్యులు వివేకానంద ప్రసాద్, జైపాల్ రెడ్డి,దామోదర్,తో పాటు గ్రామ పెద్దలు హనుమంతరావు, మరిపూడి శ్రీనివాస్, నిమ్మగడ్డ జాన్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.


POLICE
POLICE
ఎవరైనా చైనా మాంజాలు విక్రయిస్తే డయల్ 100 నంబరుకు సమాచారం ఇవ్వండి
ఎగిరే పక్షులకు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన
చైనా మాంజాకు
నో చెప్పండి
వరంగల్ పోలీస్ కమిషనరేట్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రభుత్వం నిషేధించిన చ్కెనా మాంజాలు విక్రయించిన వినియోగిమచిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువతి, యువకులు గాలిపటాలను ఎగరవేయడానికి సిద్ధమవుతున వేళ గాలి పటాల విక్రయదారులు చ్కెనా మాంజాను విక్రయించడం జరుగుతొంది. న్కెలాల్, నింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కెనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం కావడంతో పాటు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసుల అధ్వర్యంలో నిర్వహించిన తనీఖీల్లో సూమారు 2లక్షల 62వేల రూపాయల విలువైన చ్కెనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే కమిషనరేట్ పరి ధిలో అన్ని ప్రాంతాల్లో చ్కెనా మాంజా విక్రయాలు జరగకుం డా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని. ప్రధానం ప్రజలు సైతం చ్కెనా మాంజా వినియోగం పట్ల దూరంగా వుంటూ ఎవరికి హాని కలగని సాధారణ దారంలో గాలి పటాలను ఎగురవేసుకోవాలని. అలాగే ఏవరైన చ్కెనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

7న వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ముదిగొండ నీలగిరి వార్త జనవరి 5.

ముదిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిదిగా మండల ఎంఎస్‌పి మండల అధ్యక్షులుపడిశాల నాగేశ్వరావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సారధ్యంలో 30 ఏళ్లు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి 2024 ఆగస్టు ఒకటి న సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ద్వారా సాధించిన వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నందున తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయుట కోసం ఫిబ్రవరి 7న వేల గొంతులు - లక్ష డప్పులు హైదరాబాదు లో నిర్వహించబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయట కొరకు మాదిగ పల్లెల నుంచి ప్రతి ఒక్కరూ డప్పు సంకనేసుకుని రావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా లెక్క చేయకుండా వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ ప్రభుత్వానికి నిరసనగా వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరుతూ కనీ విని ఎరగని రీతిలో మాదిగల సత్తా మరోసారి చూపించేందుకు హైదరాబాద్ వేదికగా వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాలు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో నిర్వహించ పడుతుంది ఈ కార్యక్రమం విజయవంతం కొరకై ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలో జరుగు వేల గొంతులు లక్ష ప్పు లు రథయాత్ర సన్నాహ సదస్సు సభ ను విజయవంతం చేయట కొరకు మండలంలో ఉన్న యువకులు నాయకులు కార్యకర్తలు గ్రామాల నుంచి ప్రతి ఒక్కరు డప్పు సంకనేసు కుని సన్నాహసభ కార్యక్రమనికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం ఎస్ పి నాయకులు నూకల నాగేశ్వరరావు మాదిగ. ఎం. ఎస్.పి మండల అధ్యక్షులు పడిశల నాగేశ్వరరావు మాదిగ. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ. ఎంఎస్పి జిల్లా నాయకులు గూడూరి వీరస్వామి మాదిగ .యద్రాతి నాగరాజు మాదిగ.నూకల వెంకట్ నారాయణ.మాదిగ మనోజ్ మాదిగ.సతీష్ మాదిగ ప్రభుదాసు మాదిగ.బొడ్డు నాగేంద్రబాబు మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపెల్లిగూడెం గ్రామంలో నూతంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించన అనంతరం 12లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా కవల పిల్లలైన చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. 6నెలల్లో అంగన్వాడీ భవనాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అక్కపెల్లి గూడెం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న కాలువపై త్వరలోనే బ్రిడ్జ్ నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అక్కపెల్లి గూడెం గ్రామానికి ఈ ఏడాది 30ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తున్నట్లు ప్రకటించారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందే విధంగా చూడాలని గ్రామస్తులకు సూచించారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బంజారా గోత్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

బంజారా క్యాలెండర్ ఆవిష్కరణ - 2025

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మరియు నూతన సంవత్సర వేడుకలు ఆదివారం హనుమకొండలోని ఉనికిచర్లలో ఘనంగా నిర్వహించారు. వీరన్న నాయక అధ్యక్షతన ఎమ్మెస్ రిసార్ట్లో జరిగిన బంజారా గోత్ర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరై బంజారా గోత్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు..! ముందుగా బంజారాల కులదైవమైన హాతిరం బావ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి ప్రసంగించారు. బంజారా గోత్ర క్యాలెండర్ రూపొందించడం అమోఘం అద్భుతం అని రామచంద్రనాయక్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలోని బంజారా జాతి ఐక్యతంగా ఉండాలని బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చే విధంగా తాను ముఖ్యమంత్రితో చర్చిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాలకు ప్రభుత్వాలు అమలు చేయలేని సంక్షేమ పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉన్న గిరిజనులను ఒక తాటికి తీసుకొచ్చి వారి అభ్యున్నతకి ఎనలేని కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ అని ఎమ్మెల్యే రాజేందర్ కొనియాడారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. హథిరాం సేవాలాల్ చూపిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డ హరి రామ్ సేవలాల్‌ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని గిరిజనులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ జెడ్పిటిసి గూగుల్ వీరమ్మ గోపి సింగ్, అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్, ఏసిపి నందిరా నాయక్, ఏసిపి పెద్దన్న కుమార్, డిప్యూటీ డ్రగ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రాంకిషన్ నాయక్, ఎన్పీడీసీఎల్ సదర్రాల్నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి అర్పిత లక్ష్మణ్ నాయక్, తెలంగాణ శ్రీనివాస్ నాయక్, బంజారా వెల్ఫేర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బానోత్ వెంకన్న నాయక్, బంజారా నాయకులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ నగరంలోని విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక పరపతి మరియు పొదుపు సంఘం క్యాలెండర్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సంఘ నాయకులతో కలిసి ఆదివారం అయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఆర్థిక స్వాలంబనకు పొదుపు సంఘాలు ఎంతగానో దోహద పడుతాయాని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో పరపతి సంఘం అధ్యక్షులు సిద్దోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవాచారి, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,సహాయ కార్యదర్శి చిలుపూరి శ్రీధర్, నాయకులు మట్టెవాడ బ్రాహ్మచారి,రాగి కరుణాకర్,సిద్దోజు సూర్యప్రకాష్, డాక్టర్ గురుబ్రహ్మం, పొనుగోటి సారంగపాణి,సిద్దోజు విద్యాసాగర్, కూరోజు దేవేందర్,అకోజు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్తో వైద్య శిబిరం

260 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు

LIONS CLUBS INTERNATIONAL

ఖమ్మం, నీలగిరి వార్త జనవరి 5:

స్థానిక గాంధీ చౌక్ లోని కామర్ అఫ్ చాంబర్స్ భవనంలో ఆదివారం ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ యశోద హైటెక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కీర్తి పాలడుగు, డాక్టర్ చైతన్య, ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావుల సహకారంతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఆర్థోకు సంబంధించిన దాదాపు 260 మంది రోగులను పరీక్షించి వైద్యులు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, ఎల్ఎన్ మల్లికార్జున్, ఎల్ఎన్ విశ్వేశ్వరావు, ఎల్ఎన్ దుర్గానాగేశ్వరరావు, ఎల్ఎన్ గోవిందరావు, ఎల్ఎన్ వెంకయ్య, గిరి పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి చైర్మన్‌ని సన్మానిచ్చిన బీసీ ఐక్యవేదిక కమిటీ

నీలగిరి వార్త.

అభయ ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ గా నియమితులైన మా బీసీ సంఘం ముద్దుబిడ్డ అయినటువంటి డాక్టర్ శ్రీ సుదర్శన్ పూలమాలలతో దుశ్యాలువతో ఘనంగా సత్కరించారు, ఈరోజు న వారిని భద్రాచలం బీసీ సంఘం నాయకులు ఘనంగా సత్కారించడం జరిగింది, ఈసందర్బంగా బీసీ కన్వీనర్ బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ బీసీ లకు ప్రయార్టీ ఇస్తూ సుదర్శన్ ని నియమించిన మన ఎమ్మెల్యే ప్రియతమా నాయకులు తెల్లం వెంకట్రావు కి బీసీ ఐక్యవేదిక తరుపున ధన్యవాదములు తెలుపుతూ భవిష్యత్ లో పార్టీ పరమైన పదవులు నామినేటెడ్ పదవులు సంక్షేమ పథకాలు బీసీ ల అందరికి సరిఅయిన ప్రయార్టీ ఇవ్వాలని అడిగిన మీదట అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు సరిఅయిన ప్రయార్టీ ఇస్తానని ప్రకటించినదుకు బీసీ ఐక్యవేదిక తరుపున ధన్యవాదములు తెలియ చేశారు,

ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకులు కో కన్వినర్స్ తాళ్ల రవికుమార్, కడియం రామాచారి, బండారు నాగేశ్వరరావు,అనుగోజు నరసింహాచరి, మేకల మల్లుబాబు యాదవ్, కోప్పనా తి శాంతారావు, ఏకుల రామచంద్రయ్య, గండేపల్లి హనుమంతరావు, యర్రంశెట్టి నరసింహారావు, ఇజ్జడ రాంప్రసాద్, దనేకుల శ్రీనివాసరావు వెంకటరమణ, రమణయ్య, చల్లంగి దత్తాత్రేయ, సీతారాం, తదితర నాయకులు పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

లకావత్ గిరిబాబుని పరామర్శించిన ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో జనవరి 5

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం మాచినేనిపేటలో వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తల్లి గారైన లకావత్ లక్ష్మి గారి కర్మ కు హాజరై, వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ %ഒ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు %ഒ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పరావు, వైరా నియోజకవర్గ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, చావా వెంకట రామారావు, భూక్యా సేవా, సతీష్, మరియు తదితరులు పాల్గొన్నారు...

గీసుకొండ మండలంలో 33 బై 11 కెవి సబ్ స్టేషన్ల శంకుస్థాపన

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

3/11 K.V విద్యుత్ ఉప కేంద్ర
తెలంగాణ ప్రభుత్వము

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం విశ్వనాధపురంలో గ్రామంలో రూ 8 కోట్ల 40 లక్షలతో నిర్మించే మూడు గో 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్‌లకు ఆదివారం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. పాల్గొన్న ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి, తదితరులు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన నియోజక వర్గ సభలో మాట్లాడనున్నారు బట్టి విక్రమార్క.

ఉమ్మడి ఖమ్మం జిల్లా బి ఎస్ ఎన్ ఎల్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం

ఉమ్మడి ఖమ్మం జిల్లా BSNL / DOT పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల
BSNL
ఆత్మీయ సమ్మేళనం
2025

ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరోజనవరి 5

ఖమ్మం నగరంలోని స్థానిక మంచి కంటి మీటింగ్ హాలు నందు ఆదివారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సుమారు 300 మందిని హాజరు కావడం జరిగిందని ఈ సందర్భంగ వారు తెలియజేసినారు బిఎస్ఎన్ఎల్ లో 1980 నుంచి 2024 వరకు పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ కలిసి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేసినందుకు కమిటీ వాళ్లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి గత జ్ఞాపకాలను - గుర్తు చేసుకోనే సంభరం. భావితరాలకు అందించే మంచి అవకాశమని కొనియాడారు, బిఎస్ఎన్ఎల్ సంస్థను కాపాడుకునేందుకు ప్రతి ఒక్క ఉద్యోగస్తుడు, కార్మికుడు ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు సంపత్ అన్నారు.ఈ కార్యక్రమంలో సంపత్ రావు, %+%. సాంబశివరావు, ప్రెసిడెంట్ %�DD% సెక్రటరీ, . అదోకబాబు, సీనియర్ నాయకుడు, వీరాస్వామి %ఎ% రామచంద్రుడు సర్కిల్ అధ్యక్షుడు సెక్రటరీ,గోపాలరావు, తిరుమలాచార్యులు, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, వనశ్రీ, పద్మావతి, వెంకటలక్ష్మి, మహిళా నాయుకులు, కె. రాజేంద్రప్రసాద్, చ. శ్రీనివాసరావు, వివి నాగేశరావు.పి .అశోక్ బాబు, శ్రీనివాసరావు, శంకర్ రావు.

కామ్రేడ్ సింగారం నరసింహా మృతి సిపిఐకి తీరని లోటు

నియోజక వర్గ కార్యదర్శి ఉమా మహేష్

నీలగిరి వార్త / కుత్బుల్లాపూర్

కుబులాపూర్ నియోజకవర్గంలో సింగారం నరసింహ ఉమ్మడి నలగొండా జిల్లా వెల్మజాల గ్రామ వాస్తవ్యులు తరాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ లో పని చేస్తున్న కుటుంబం వారిది తదనుగుణంగా జగత్గిరిగుట్ట అంజయ్య నగర్ శాఖ లో సభ్యత్వం తీసుకొని నాటినుండి నేటి వరకు పార్టీకి ఒక నిబద్ధతతో పని చేసిన కార్యకర్త నరసింహ.ఒక సందర్భంలో శాఖ సహాయ కార్యదర్శిగా కూడా పని చేసిన ఘనత తనకు దక్కుతుంది.పెద్దలు ఎత్తిన ఎర్ర జండాను తన భుజాలపై మోస్తూ బడుగు జీవుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నిరతం శ్రమించి, ఎప్పుడు ఒక కొత్త ఆలోచనలతో ప్రజలకు జెండాను దగ్గర చేసే విధంగా వినూత్న ఆలోచనలు చేసే వారు.సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వారి పూర్వీకుల ఉద్యమ స్ఫూర్తి తో మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన వంతుగా ఉద్యమంలో పాల్గొని తనదైన శైలిలో ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తెలిపిన నరసింహా.తన కృషిని పార్టీ ఎన్నడూ మరువలేదు.ఒక సందర్భంలో ప్రజానాట్య మండలి సభ్యునిగా కళాకారునిగా ప్రజా సమస్యలపై తనదైన శైలిలో నటనను ప్రదర్శించిన నరసింహ నేడు తను మన మధ్యలో లేకపోవడం పార్టీ శ్రేణుల్లో తీరని దిగ్భ్రాంతిని కలిగించింది.జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గేయ్య,శాఖా కార్యదర్శి వెంకటేష్,ప్రవీణ్,రాములు,సీనియర్ నాయకులు డప్పు రామస్వామి,బాబు,వెంకన్న,పార్టీ శ్రేణులు, తదితరులు నివాళులు అర్పించారు.

దేశాన్ని ఆర్థి కంగా దెబ్బ తీసే మోడీ విధానాలు - ఖమ్మం డివిజన్ వర్క్ షాప్‌లో నున్నా నాగేశ్వరరావు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPM
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 5.

నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పేర్కొన్నారు ఆరోపించారు.ఆదివారం సుందరయ్య భవన్ లో పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది అని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అని విమర్శించారు.పెట్రోల్ , డీజిల్, గ్యాస్ , ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు.భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతల మధ్య చిచ్చు పెట్టే పనిలో వుండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. %=ూా% సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా %=ూా% ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , %=ూా% ఈ రెండు కవలు పిల్లలు అని, %=ూా% ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న ప్రజా సమస్యలపై రాబోయే కాలంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, నాయకులు %హిూ% జబ్బర్, %ూ% నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, %ాఖ% మీరా సాహెబ్, భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, పి.నాగసులోచన, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఉపేంద్ర, %ాఖ% నాగులు మీరా, బండారు యాకయ్య, నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూకప్ విజేత కేఎన్ఆర్ లెవెన్ భద్రాచలం జట్టు

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పుణ్యక్షేత్రంలో 29 సంవత్సరాల పాటు నెహ్రూ కప్ పోటీలు నిర్వహించటం అభినందనీయమని నెహ్రు కప్ నిర్వాహకులను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య అభినందించారు. స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నెహ్రూ కప్ ముగింపు వేడుకలో నెహ్రు కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటువంటి క్రికెట్ పోటీల నిర్వహణ ద్వారా ఎందరో యువ క్రికెట్ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నెహ్రూ క్రికెట్ టోర్నమెంట్లు నిరాటంకంగా నిర్వహించాలని, ఇందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. నెహ్రూ కప్‌లో విజేతగా నిలిచిన కేఎన్ఆర్ భద్రాచలం జట్టుకు విన్నర్స్ ట్రోఫీని, రన్నర్స్ గా నిలిచిన డార్క్ లేవన్ కొత్తగూడెం జట్టుకు రన్నర్స్ ట్రోఫీ ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సభ్యులు వల్లూరు పల్లి వంశీ, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల తరపున హర్షిణి , లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల తరపున మాగంటి సూర్య, టోర్నమెంట్ గౌరవ సలహాదారులు ఎస్ కే అజీమ్, కే ఎన్ ఆర్ మార్ట్ నాగరాజు, పట్టణ ప్రముఖులు గోళ్ల భూపతిరావు, తాళ్లపూడి రాము, రంగారెడ్డి, జియో రామకృష్ణ, తోటమల్ల సురేష్ బాబు, బాచినేని రామకృష్ణ, లెక్చరర్ కామేశ్వరరావు, తమ్మళ్ల వెంకటేశ్వర రావు, అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, సభ్యులు బాలమురళీకృష్ణ, సుంకర శేషుబాబు, సీతారామరాజు,ఉదయ్, విద్యాసాగర్, బిక్షం రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్. జయమాధురి, కూచిపూడి నాట్య బృందంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఫైనల్స్ మ్యాచ్ వివరాలు ముందుగా టాస్ గెలిచిన డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు ఫీల్డింగ్ ఎంచుకున్నారు.ముందుగా బ్యాటింగ్ చేసిన కే ఎన్ ఆర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 టికెట్లు కోల్పోయి196 పరుగులు చేశారు. ఈ జట్టులోని వినయ్ గౌడ్ 53 పరుగులు,రాజు 52 పరుగులు, చాంద్ పాషా 48 పరుగులు సాధించారు. 197 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన డార్క్ లెవెన్ జట్టు 7 వికెట్లు నష్టపోయి 164 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు.

బాలింతలకు, వృద్ధులకు పండ్ల పంపిణీ

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 5

బిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కెసిఆర్ గారి ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు గారి ప్రోత్బలంతో ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మరియు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ తాతా మధుసూదన్ గారు బాధ్యతలు స్వీకరించి నేటికీ మూడు సంవత్సరాలు పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు బాలింతలకు, ఎన్ఎస్పి క్యాంపు లోని జీవన సంధ్య వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ: తమ అభిమాన నాయకుడు ఉమ్మడి జిల్లా శాసన మండలి సభ్యుడిగా పదవి బాధ్యతలు చేపట్టి మరియు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించబడి విజయవంతంగా 3 సంవత్సరాల పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్న తాతా మధుసూదన్ గారు విజయవంతంగా వారి రాజకీయ ప్రస్తావన కొనసాగించాలని ఆకాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ, షారుక్ అర్పత్ గార్లతోపాటు పార్టీ నాయకులు సద్దాం షేక్ మరియు యూత్ విభాగం సభ్యులు మునఫ్, గుత్తా ప్రణయ్, కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, పసునూటి సురేష్, కంచర్ల సాయికుమార్, అభినవ్, నాని, కోనపర్తి గోపీనాథ్, విష్ణు, భరత్ చౌదరి, మనోజ్, ప్రజ్ఞాపూరం గణేష్, అయుబు ఛాయా, రాజు, శ్రీధర్, సన్నీ, అజిత్, చాణిక్య, గోపి, సోహెల్, హిమం, నిజాముద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా పంచాయాత్ పరిషత్ లో వాసర్ల నాగమణి ఏకగ్రీవ ఎన్నిక

నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:

గత నెల డిసెంబర్ లో ఢిల్లీలో జరిగిన పంచాయతీ రాజ్ విభాగంలో ఆల్ ఇండియా పంచాయాత్ పరిషత్ ఎన్నికలు జరుపగా మొత్తం 28 రాష్ట్రాల నుండి ముఖ్యులు హాజరు కాగా అందులో ఆల్ ఇండియా పంచాయాత్ పరిషత్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా సుబోద్ కాంత్ సహాయ్ ఎన్నుకోగా వర్కింగ్ ప్రెసిడెంటుగా అశోక్ చౌహాన్ ను ఎన్నుకొన్నారు మరియు 10 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎన్నుకున్నారని పంచాయత్ రాజ్ ఛైర్పర్సన్ ఝాన్సీ తెలిపారు తెలంగాణా రాష్ట్రం ఆల్ ఇండియా పంచాయాత్ పరిషత్ అధ్యక్షుడు రామచంద్రయ్య వైస్ ప్రసిడెంట్ జలీల్ ను ఆల్ ఇండియా పంచాయాత్ పరిషత్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా వాసర్ల నాగమణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వాసర్ల నాగమణి ఇంతకు ముందు వివిధ విభాగాల్లో పదవులను అలంకరించారు స్వతగా ఎన్జీఓ ద్వారా పేదలకు దుపట్లు, చీరలు, అనారోగ్యం వున్నా వారికి మందులు ఆర్థిక సహాయం చేశారు భద్రాద్రి జిల్లాలో చనిపోయిన వారికి ఉచితంగా ఖర్చులు ఫ్రీజర్ వాహనాన్ని ఇస్తుంటారు ఆమె మరిన్ని పదవులు అలంకరించాలని ఛైర్పర్సన్ ఝాన్సీ మరియు సన్మాన గ్రహిత వాసర్ల నాగమణి తెలిపారు.

కార్పొరేషన్ కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏసీపీ నందిరాం నాయక్, మట్టెవాడ సీఐ తుమ్మ గోపి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మట్టెవాడ సిఐ గోపి.. అనంతరం మట్వాడ పోలీస్ స్టేషన్ యందు సిసి రోడ్ల కోసం నిధులు మంజూరు చేయగలరని కమిషనర్ ని కోరగా దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించరని వరంగల్ ఏసీపీ తెలిపారు.

డిప్యూటీ సీఎం పై అభిమానం చాటుకున్న కొండ వీరాభిమాని: ఎండి యాకూబ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యటనకు విచ్చేసిన సందర్బంగా డిప్యుటీ సి.ఎం శ్రీ భట్టి మల్లు విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కారం చేసిన కొండా వీరాభిమాని %వీస%.యాకుబ్ 39 వ డివిజన్.

చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ నుండి యువకుడు అదృశ్యం

సూర్య వంశీ కాలనీ, లక్ష్మారెడ్డి పాలెం లో ఉన్న చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ నుండి ఏర్పుల ఆనంద్ తండ్రి రంగయ్య, వయసు 16 సంవత్సరాలు అనే వ్యక్తి పారిపోవడం జరిగింది. ఈరోజు అనగా తేదీ 05.01.2025 రోజు ఉదయం 12:30 కు పారిపోవడం జరిగింది. ఏర్పుల ఆనంద్ ఇదివరకు కూడా ఇలాగే ఇతర ఫౌండేషన్లలో ఉంచి బాలల సంక్షేమ సమితి వారి ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించుచుండగా ఇలాగే పారిపోవడం జరిగింది. అనాజిపురం చెందిన ఏర్పుల రంగయ్య అనే వ్యక్తి ఎర్పుల ఆనంద్ ను దత్తత తీసుకోగా, ఏర్పుల ఆనందుకు సరిగా మతిస్థిమితం లేదని భావించి ఇతనిని బాలల సంక్షేమ సమితి ద్వారా చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ నందు వృత్తి నైపుణ్యం శిక్షణ గురించి చేర్పించడం జరిగింది. ఏర్పుల ఆనంద్ పారిపోయిన విషయం గురించి ఫౌండేషన్ చైర్మన్ అండ్ మల్కన్న గారు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది.